నేడు ఉచిత రక్తదాన శిబిరం

మన్సూరాబాద్‌: తలసీమియా వ్యాధిగ్రస్తుల చిన్నారుల సహాయార్థం భీమా ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌ శ్రీరామహిల్స్‌కాలనీ కమ్యూనిటీహాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు గంట సతీష్‌కుమార్‌ తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు.

రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్‌: సరూర్‌నగర్‌/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.23, వంకాయ రూ.28, బెండ రూ.55, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.38, బీరకాయ రూ.28, కాలిఫ్లవర్‌ రూ.23, క్యాబేజీ రూ.18, క్యారెట్‌ రూ.40, దొండ రూ.28, ఆలుగడ్డ రూ.25, ఉల్లిగడ్డ రూ.24, గోకరకాయ రూ.35, దోసకాయ రూ.18, సొరకాయ రూ.09, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.28, మునగ రూ.85, కందగడ్డ రూ.45, బీట్‌రూట్‌ రూ.25, కీర రూ.35, బీన్స్‌ రూ.85, క్యాప్సికమ్‌ రూ.60. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

సన్మానం

లింగోజిగూడ: ఇటీవల విడుదలైన పీజీ లా సెట్‌ ఫలితాల్లో మొదటి ర్యాంక్‌ సాధించిన హిమజను మన్సూరాబాద్‌ హిమపురికాలనీలో తన నివాసంలో మాజీ కార్పొరేటర్‌ కొప్పుల విఠల్‌రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టంగుటూరి నాగరాజు, నర్సింహ్మాగౌడ్‌, కాలనీ వాసులు సత్యనారాయణరెడ్డి, గోపికృష్ణ రెడ్డి, దత్తంరెడ్డి, సంతోష్‌ గుప్తా పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనుల పరిశీలన



పనులు పరిశీలిస్తున్న నవజీవన్‌రెడ్డి

వనస్థలిపురం: కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అలాగే కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు పనులను పర్యవేక్షిస్తూ ఉండాలని హయత్‌నగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్‌ పరిధిలోని ఆటోసాయినగర్‌ కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల పనులను శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హేమునాయక్‌, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు పార్వతి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహేందర్‌ రెడ్డి, శివారెడ్డి, రాంరెడ్డి, వీరేందర్‌ పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో వసతుల కల్పనకు కృషి



శ్మశాన వాటికను పరిశీలిస్తున్న కార్పొరేటర్‌

ఎల్‌బీనగర్‌: సాహెబ్‌నగర్‌ శ్మశాన వాటికను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బీఎన్‌రెడ్డినగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. ఈ శ్మశాన వాటిక అభివృద్ధిపై గతంలో జోనల్‌ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని అందులో భాగంగా శనివారం ఈఈ రమేష్‌బాబు, డీఈ దామోదర్‌రావుతో కలిసి కార్పొరేటర్‌ శ్మశాన వాటికను పరిశీలించారు.ఈ సందర్భంగా లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. శ్మశాన వాటికలో మంచినీరు, మూత్రశాలలు ఏర్పాటు చేయడంతో పాటు మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ గోపాల కృష్ణ, డివిజన్‌ బీజేపీ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

పేరుకుపోతున్న చెత్త కుప్పలు



ఆర్‌కేపురం కాలనీలో పేరుకుపోయిన చెత్తకుప్పలు

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్‌కేపురం డివిజన్‌లో వివిధ కాలనీలో చెత్తకుప్పలు భారీగా పేరుకుపోతున్నాయి. ఆర్‌కేపురం డివిజన్‌ ఎన్టీఆర్‌నగర్‌, హరిపురికాలనీ, ఆర్‌కేపురం కాలనీలో రోజుల తరబడి సిబ్బంది చెత్తను తరలించకపోవడంతో దుర్గంధంగా మారుతుంది. చెత్తను తరలించాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఉన్నతాధికారులు స్పందించి చెత్తను ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భద్రత లేని బడి బస్సులపై నిఘా

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు • నిత్యం తనిఖీలు • జాగ్రత్తలు పాటించాలంటున్న ట్రాఫిక్‌ పోలీసులు

విద్యా సంస్థలు పునఃప్రారంభమయ్యాయి. విద్యార్థులను తీసుకెళ్లడానికి వస్తున్న పాఠశాలల బస్సులు పోటీపడి తిరుగుతున్నాయి. ఇవేమి అవగాహన లేని తల్లిదండ్రులు తమ పిల్లలను ఆయా వాహనాలను రవాణా కోసం ఆశ్రయిస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టమైన చర్యలతో పాటు ఫిట్‌నెస్‌ లేని బస్సులు, విద్యార్థులను తీసుకెళ్లే ఇతర వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సంతోష్‌నగర్‌ ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్‌ మహమ్మద్‌ ఆసీఫ్‌ స్పష్టం చేశారు.
–చంపాపేట



విద్యార్థులను తీసుకెళ్లే ఆటో డ్రైవర్‌కు డ్రంకెన్‌ డ్రైవ్‌ పరీక్షలు చేస్తున్న దృశ్యం



బస్సు ఫిట్‌నెస్‌ పత్రాలు తనిఖీ చేస్తున్న ట్రాఫిక్‌ అధికారి

తల్లిదండ్రుల బాధ్యత

చంపాపేట డివిజన్‌ పరిధిలో పలు విద్యాసంస్థలకు చెందిన బస్సులు సుమారు 27 వరకు ఉన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపేటప్పుడు పాఠశాల బస్సుకు ఫిట్‌నెస్‌ ఉందాలేదా అని ఆరా తీయాలి. వ్యాన్‌, ఆటో, స్కూల్‌ బస్సులో తమ పిల్లను పంపేముందు వాహన డ్రైవర్‌ అనుభవం, ప్రవర్తన సరిగా ఉందోలేదో ముందే తెలుసుకోవాలి. స్కూల్‌ బస్సు అయితే పాఠశాలకు చెందిన సిబ్బంది, ఆయమ్మ తప్పని సరిగా ఉండాలి. విద్యార్థులను సురక్షితంగా పిక్‌ అప్‌ అండ్‌ డ్రాప్‌ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత పాఠశాలల నిర్వాహకులపై ఉందని గ్రహించాలి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలి.

యాజమాన్యం బాధ్యత

పాఠశాలకు విద్యార్థులతో వచ్చే వాహనాలు పాఠశాల ముందే ఆగేలా ఏర్పాటు చేసుకోవాలి. పిల్లలందరూ పాఠశాలలోకి వెళ్లిన తర్వాత డ్రైవర్‌.. పాఠశాల సిబ్బంది బస్సు చుట్టూ తిరిగి పరీక్షించి పిల్లలు ఎవ్వరూ లేరని నిర్ధారించుకున్న తర్వాతనే బస్సును ముందుకు కదిలించాలి. స్కూల్‌ వదిలిన తర్వాత రోడ్డు దాటే విద్యార్థులకు సహాయం అందించేందుకు ఇద్దరు లేక ముగ్గురు సహాయకులను నియమించాలి. ప్రతీ వాహనంలో విధిగా ఫస్ట్‌ ఎయిడ్‌బాక్స్‌, వాహన ఆర్సీ, డ్రైవర్‌కు డ్రైవింగ్‌ లైసెన్స్‌ తమ వెంటే ఉంచుకోవాలి.

ఫిట్‌నెస్‌ తప్పని సరి

విద్యాసంస్థలకు చెందిన విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్‌ వ్యాన్‌, ఆటో, బస్సులకు 15 ఏళ్లు దాటితే అది కాలం చెల్లిన వాహనంగా పరిగణించబడుతుంది. ఆ వాహనం విద్యార్థుల రవాణాకు ఉపయోగించకూడదు. వాహనం పూర్తి కండిషన్‌లో ఉండాలి. వాహనానికి ఎడమవైపు, ముందు భాగంలో విద్యాసంస్థ పూర్తి అడ్రస్‌, ఫోన్‌ నెంబర్‌ తప్పని సరిగా ఉండాలి. వాహన డ్రైవర్‌కు ప్రతీ మూడు నెలలకో సారి బీపీ, షుగర్‌, కంటి చూపు పరీక్షలు చేయించుకోవాలి. ప్రతీ బస్సుకు మంటలను ఆర్పే పరికరం, ప్రథమ చికిత్స బాక్స్‌తో పాటు అత్యవసర ద్వారం ఉండేటట్లుగా ఏర్పాటు చేసుకోవాలి. ఫుడ్‌ బోర్డునుంచి వాహన మొదటి మెట్టు భూమికి 325 మిల్లీ మీటర్ల ఎత్తు మించకూడదు.

నిబంధనలు పాటించని వాహనాలను సీజ్‌చేస్తాం



ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక అవసరం. హైదరాబాద్‌ డీసీపీ ఆర్‌ వెంకటేశ్వర్లు ఆదేశానుసారం రహదారులపై వచ్చిన ప్రతీ వాహన ఫిట్‌నెస్‌, డ్రంకెన్‌ డ్రైవ్‌ పరీక్షలతో పాటు వాహనానికి సంబధించిన నిర్ధారణ ధృవీకరణ పత్రాలను పరిశీలిస్తున్నాం. ఏమాత్రం లోపం ఉన్నా వాహనాన్ని సీజ్‌ చేస్తున్నాం. అవసరమైతే వాహనాల డ్రైవర్‌లందరితో అప్పటికి అప్పుడే సమావేశం నిర్వహించి రోడ్డు భద్రతా..నియమాలపై అవగాహన కల్పిస్తున్నాం.

– మహమ్మద్‌ ఆసీఫ్‌, ట్రాఫిక్‌ ఇన్‌స్పెక్టర్‌

మహాసభలను జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న దామోదర్‌ రెడ్డి

నాగోలు: ప్రజా సమస్యల పరిష్కారంపై కమ్యూనిస్టులు నిరంతరం పోరాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్‌ రెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ ఉప్పల్‌ మండల 6 శాఖలు (ఉప్పల్‌,రామంతపూర్‌, మోహన్‌ నగర్‌,నాగోలు, జైపురి కాలనీ 1, 2 శాఖల) సమావేశం శనివారం న్యూనాగోలులోని ఎస్‌కే డాంగే భవన్‌లో మండల కార్యదర్శి టి. సత్యప్రసాద్‌ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్‌ రెడ్డి మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్‌లో ఆగస్టు 19–22 వరకు జరగనున్న సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన కరపత్రాలను పంచుతూ ప్రజలను మమేకం చేయాలని తద్వారా విరివిగా విరాళాలను సేకరించాలని కోరారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నది కమ్యూనిస్టు పార్టీలే అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఉపన్యాసాలు ఇస్తున్నారే కానీ కొత్త ఉద్యోగాలు ఇవ్వడం లేదన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ధర్మేంద్ర, ఎండీ. బషీర్‌, నారాయణ, కృష్ణ, రాజేందర్‌, పరమేశ్వర, మల్లేష్‌, ఉష శ్రీ, జంగారెడ్డి, ఆనంద్‌ పాల్గొన్నారు.

నేడు రూ. 10కే వైద్య పరీక్షలు

చంచల్‌గూడ: కుర్మగూడ డివిజన్‌ డక్కన్‌ మెడికల్‌ హాల్‌ ఆధ్వర్యంలో నేడు వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగే శిబిరంలో కేవలం రూ. 10కే అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేస్తారన్నారు.

6న రాష్ట్రస్థాయి రచన పోటీలు

మన్సూరాబాద్‌: చిమ్మపూడి ఫౌండేషన్‌ (సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ) ఆధ్వర్యంలో జూలై 6న విద్యార్థులు రాష్ట్రస్థాయి వచన కవిత రచన పోటీలను నగరంలోని త్యాగరాయగాన సభలో నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరామమూర్తి చిమ్మపూడి తెలిపారు. 10వ తరగతి ఆపై తరగతుల విద్యార్థులు పాల్గొనవచ్చని విజేతలకు రూ.5 వేల నగదు పారితోషికం ఉంటుందని ఈ నెల30 లోపు 97041 77270 నెంబర్‌కు ఫోన్‌ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

సీజనల్‌ వ్యాధులపై అవగాహన

మన్సూరాబాద్‌: డివిజన్‌ పరిధి కాస్మోపాలిటన్‌ కాలనీలోని చైతన్య భారతి హైస్కూల్‌లో జీహెచ్‌ఎంసీ ఎంటమాలజీ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం సీజనల్‌ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డితో పాటు ఎంటమాలజీ ఎఈ రవీంద్రారెడ్డి హాజరై మాట్లాడారు. వర్షాకాలంలో ఇంట్లో ఉండే మొక్కల కుండీల్లో, సంపుల్లో నీటిని నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ భాస్కర్‌, చంద్రిక, రమేష్‌, ఎంటమాలజీ సిబ్బంది జనార్ధన్‌ పాల్గొన్నారు.

సులువైన పద్ధతిలో బోధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్‌

చంపాపేట: విద్యార్థుల మానసిక స్థాయి ఆధారంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సులువైన పద్ధతిలో బోధించాలని రాష్ట్ర విద్యా కమిషన్‌ సభ్యులు చారకొండ వెంకటేష్‌ గుర్తు చేశారు. శనివారం చంపాపేట చౌరస్తాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేసి విద్యార్థుల చేరికలు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలతోపాటు టాయిలెట్స్‌, తాగునీటి సదుపాయం, క్రీడా స్థలం, నీటి ఇంకుడు గుంత, తరగతి గదులను పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్‌ మాట్లాడుతూ..చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూనే గైర్హాజరు చిన్నారులపై ప్రత్యేక చొరవ చూపాలన్నారు. నిత్యం ప్రార్థనలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్రామ్‌రెడ్డి, ఉపాధ్యాయులు రజిత, పురేందర్‌ రెడ్డి, అజిత, జ్యోతి, వినయ్‌కుమార్‌, కావ్య, రాజేష్‌ పాల్గొన్నారు.

పీవీ సేవలు చిరస్మరణీయం

దిల్‌సుఖ్‌నగర్‌: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు రైతు కుటుంబం నుంచి దేశ ప్రధాని వరకు ఎదిగిన మహానేత అని మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్‌ పార్టీ సీనియర్‌ నాయకుడు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని ఆర్‌కేపురం డివిజన్‌లో అల్కాపురి పీవీ నరసింహారావు చౌరస్తాలో ఏర్పాటు చేసిన వేడుకల్లో దేప భాస్కర్‌ రెడ్డి పాల్గొని పీవీ విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మట్టిలో పుట్టిన పీవీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్‌ రెడ్డి, పున్న గణేష్‌ నేత, బండి మధుసూదన్‌ రావు, సురేష్‌, తలాటి రమేష్‌ నేత, రాజు నాయక్‌, ధనరాజ్‌ గౌడ్‌, యాదవ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్‌, పగడాల ఎల్లన్న, రామకృష్ణ గౌడ్‌, పగడాల శ్రీశైలం, ప్రేమ్‌ నాయక్‌, నబీ పాల్గొన్నారు.

పీవీకి ఘన నివాళి

చాదర్‌ఘాట్‌: దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప జాతీయవాది పీవీ నరసింహారావు అని మలక్‌పేట కాంగ్రెస్‌ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పీవీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన పీవీ చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు చౌకి రవికుమార్‌, రాజేందర్‌ యాదవ్‌, ఉదయలక్ష్మి పాల్గొన్నారు.



పీవీ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్‌ నేతలు

అల్కాపురి చౌరస్తాలో..

దిల్‌సుఖ్‌నగర్‌: ఆర్థిక సంస్కరణల ధీశాలి, అప్పుల భారతాన్ని అభివృద్ధి వైపు నడిపించిన రాజనీతిజ్ఞుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం పీవీ జయంతిని పురస్కరించుకొని ఆర్‌కేపురం డివిజన్‌ అల్కాపురి చౌరస్తాలోని పీవీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. భారతదేశాన్ని పునర్నిర్మించిన నిజమైన నాయకుడన్నారు. పీవీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరవింద్‌శర్మ, పెండ్యాల నగేష్‌, న్యాలకొండ శ్రీనివాస్‌ రెడ్డి, రామ్‌ నరసింహ గౌడ్‌,కంచర్ల శేఖర్‌, కొండ్ర శ్రీనివాస్‌, సాజిద్‌, ముచ్చింతల జగన్‌, వెంకటేష్‌ గౌడ్‌, మహేందర్‌ రెడ్డి, శంకర్‌ నాయక్‌, పెంబర్తి శ్రీనివాస్‌, నవీన్‌, ఊర్మిల రెడ్డి పాల్గొన్నారు.



పీవీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



పీవీ నర్సింహారావు విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న దేప భాస్కర్‌రెడ్డి

ఘనంగా వారాహిదేవి నవరాత్రులు



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న శ్రీనివాస్‌

దిల్‌సుఖ్‌నగర్‌: మహేశ్వరం నియోజకవర్గం ఆర్‌కేపురంలోని కుర్తాళ పీఠం శ్రీ ప్రత్యంగిరా దేవి దేవాలయంలో వారాహిదేవి నవరాత్రులులో భాగంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్‌ సబితా ఇంద్రారెడ్డి కి తీర్థ ప్రసాదాలు, అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అరవింద్‌ శర్మ, నగేష్‌, శ్రీనివాస్‌ రెడ్డి, డా. రామ్‌ నరసింహ గౌడ్‌, కొండ్ర శ్రీనివాస్‌, సాజిద్‌, వెంకటేష్‌ గౌడ్‌, కంచర్ల శేఖర్‌, ముచ్చింతల జగన్‌,పెంబర్తి శ్రీనివాస్‌, లిక్కి ఊర్మిళ రెడ్డి, నవీన్‌, దేవాలయ సిబ్బంది విఠల్‌ శర్మ, నిఖిల్‌ శర్మ, సువర్ణలత పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు వినతి



వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్‌ అరుణ

సైదాబాద్‌: పాతబస్తీలో అంగరంగ వైభవంగా నిర్వహించుకునే బోనాల మహోత్సవాలు ప్రారంభమైనందున సైదాబాద్‌ డివిజన్‌ పరిధిలోని అమ్మవారి దేవాలయాలకు బోనాల నిధులు త్వరగా విడుదల చేయాలని కార్పొరేటర్‌ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఆమె దేవాదాయ శాఖ అసిస్టెంట్‌ కమిషనర్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్‌ మాట్లాడుతూ.. బోనాల మహోత్సవాలు పురస్కరించుకొని ఆయా దేవాలయాల కమిటీల వారు అమ్మవారి ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతారని, ఆలయాల ప్రాంగణాల్లో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తారన్నారు.

కార్మికుల యూనిఫామ్‌లకు నిధుల కేటాయింపు



చిలుక నర్సింహారెడ్డి

చాదర్‌ఘాట్‌: మలక్‌పేటలోని హైదరాబాద్‌ వ్యవసాయ మార్కెట్‌లో హమాలీలు, చాట కూలీలు, కార్మికులకు రెండు జతల యూనిఫామ్‌లు, ఐడీ కార్డులు, లైసెన్స్‌ల మంజూరుకు రూ. 10 లక్షలు కేటాయిస్తూ పాలకవర్గ సభ్యులతో కలిసి నిర్ణయం తీసుకోవడం జరిగిందని మార్కెట్‌ ఎస్‌జీఎస్‌ చిలుక నర్సింహారెడ్డి తెలిపారు. శనివారం మార్కెట్‌ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్‌లో డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జల మండలి ఉన్నతాధికారులను కలిసి సమస్యను వివరించామన్నారు. మార్కెట్‌లో ట్రాఫిక్‌ సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతులకు మద్దతు ధర కల్పిస్తూనే వ్యాపారులకు ఎలాంటి నష్టం కలుగకుండా మార్కెట్‌ ఆదాయం పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్‌: ప్రజా అవసరాలకు ప్రాధాన్యమిస్తూ రాజకీయాలకు అతీతంగా డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మన్సూరాబాద్‌ కార్పొరేటర్‌ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. జడ్జెస్‌కాలనీ ఫేజ్‌–1, సెంట్రల్‌బ్యాంక్‌కాలనీ, సహారా స్టేట్స్‌కాలనీ రెండవ గేట్‌ వద్ద సీసీ రోడ్డు పనులు, హయత్‌నగర్‌లోని స్వాతిగార్డెన్స్‌లో జరుగుతున్న ట్రంక్‌లైన్‌ పనులను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అంజయ్యగౌడ్‌, శ్రీశైలం యాదవ్‌, యాదయ్య, షణ్ముకచారి, భాస్కర్‌, బిక్షపతి, సుకుమార్‌, సాగర్‌, ఉర్మిళ, కృష్ణ, రమేష్‌ పాల్గొన్నారు.

నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు



అన్నమ్మను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నాగోలు: నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, ప్రభుత్వ రంగంలోని ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని ఉప్పల్‌ మండల విద్యాధికారి రామారావు పేర్కొన్నారు. నాగోలు డివిజన్‌ బండ్లగూడ గ్రామంలోని మండల పరిషత్‌ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నమ్మ పదవీ విరమణ సన్మాన సభను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామారావు, అన్నమ్మ దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా అన్నమ్మ మాట్లాడుతూ.. నా సర్వీసులో తరగతి గదే పరమావధిగా బతికానని ఈ ఉపాధ్యాయ వృత్తి నేర్చుకోవడానికి కారణం నా తల్లిదండ్రులు ఉపాధ్యాయులే కావడం అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు పద్మారావు, పిచ్చిరెడ్డి, బత్తుల శ్రీనివాస్‌రెడ్డి, రామేశ్వర్‌, ఆనందెడ్డి, వివిధ పార్టీల నాయకులు తూర్పాటి చిరంజీవి, చెరుకు భవానీ శంకర్‌ గౌడ్‌ ఉన్నారు.

మహిళాభివృద్ధికి ప్రత్యేక పథకాలు



కుట్టు మిషన్‌ పత్రాలు అందజేస్తున్న నాయకులు

హయత్‌నగర్‌: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందని పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. రేవంతన్న భరోసా పథకంలో భాగంగా శనివారం హయత్‌నగర్‌లో మైనార్టీ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ ఆధ్వర్యంలో 200 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం పని చేస్తుందని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. చదువుకున్న మహిళలు, యువకులకు వారి ఆసక్తి ఉన్న రంగాల్లో సహకరిస్తున్నామని, పేద విద్యార్థులు విదేశాలలో చదివేందుకు ఓవర్సీస్‌ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామన్నారు. మధుయాష్కిగౌడ్‌ మాట్లాడుతూ.. మహిళల ఓట్లతో కాంగ్రెస్‌ అధికారంలోకి వచ్చిందని అన్ని రంగాలలో వారు అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌, రాష్ట్ర ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ చల్లా నర్సింహారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ మల్‌రెడ్డిరాంరెడ్డి, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్‌ చైర్మన్‌ ఓబెదుల్లా కొత్వాల్‌, క్రిష్టియన్‌ మేనారిటీ కార్పొరేషన్‌ చైర్మన్‌ దీపక్‌ జాన్‌ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్‌ పేదలకు వరం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హస్తినాపురం: సీఎంఆర్‌ఎఫ్‌ పేదలకు వరం లాంటిదని ఎల్‌బీనగర్‌ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్‌ పరిధిలోని నందనవనం కాలనీ చెందిన శ్రీలతకు సీఎంఆర్‌ఎఫ్‌ నుంచి మంజూరైన రూ. 1.50 లక్షల ఎల్‌ఓసీ చెక్కును శనివారం బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి ఎంతగానో దోహదపడుతుందని అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్‌ హనుమాన్‌ దేవాలయం మాజీ ధర్మకర్త అనిత, శేఖర్‌ తదితరులు పాల్గొన్నారు.